క్లుప్తంగా

యుగంధర్‌కు సాహిత్య కళామణి బిరుదు



యగంధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పలమనేరు: పట్టణానికి చెందిన కవి, రచయిత, చిత్రకారుడు, సామాజిక కార్యకర్త యుగంధర్ బాబుకు స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, పలమనేరు రచయితల సంఘం సంయుక్తంగా పట్టణంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో సాహిత్య కళామణి బిరుదుతో ఘనంగా సన్మానించారు. సామాజిక, సాహితీ కళారంగాలకు ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ సన్మానం చేసినట్లు నిర్వాహకులు పలమనేరు బాలాజి, తులసీ నాథం నాయుడు, మల్లిచెట్ల దేవేంద్ర తదితరులు తెలిపారు.

అమీర్ సేవలు మరువలేనివి

పలమనేరు: జేవీవీ సీనియర్ నాయకులు అమీర్ సేవలు మరువలేనివని స్థానిక జన విజ్ఞాన వేదిక సభ్యులు అన్నారు. ఆయన మృతికి స్థానిక కార్యాలయంలో శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. అమీర్ లేని లోటు జేవీవీకి తీర్చలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరావు, బిర్లానాయుడు, సుదర్శనాచారి, గురుమూర్తి, శ్యామల, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మండల అనుబంధ కమిటీలు ఏర్పాటు

రొంపిచెర్ల: మండల వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీలను కేంద్ర కార్యాలయం ప్రకటించింది. వివిధ విభాగాల మండల కమిటీల అధ్యక్షులు వీరే! కె.బాబు(బీసీ సెల్), టి.రాజన్న(ఎస్సీ సెల్), ఎస్టీ సెల్ బి.బాబునాయక్ (ఎస్టీ సెల్), ఎం.శివకుమార్ రెడ్డి(ఐటీ విభాగం), డి.రాఘవరెడ్డి(వికలాంగుల విభాగం), ఇరగంరెడ్డి మల్లికార్జున రెడ్డి (యూత్ విభాగం), టి.జీవలత (మహిళ విభాగం), ఎస్.గౌస్‌పీర్(మైనారిటీ విభాగం), ఎం.రెడ్డిరాజ(ప్రచార విభాగం), వి.రామనారాయణ రెడ్డి (రైతు విభాగం), జి. మహ్మద్ సలావుద్దీన్(విద్యార్థి విభాగం), పి.రవీంద్ర (చేనేత విభాగం), బి.చంద్రమౌళి రెడ్డి(సేవాదళ్ విభాగం), ఆర్. సైపూల్లాఖాన్ (ట్రేడ్ విభాగం) నియమితులయ్యారు.

ఈ మృతుడు ఎవరో?



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

చౌడేపల్లె: మండలంలోని చారాల ఉన్నత పాఠశాల సమీపంలో రారం రోజుల క్రితం గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన వ్యక్తి గురించి తెలిసిన వారు తమ సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి కోరారు. మృతుడు కొన్ని రోజులుగా చారాల ఉన్నత పాఠశాల సమీపంలో ఉండేవాడని, దాదాపు 52 ఏళ్ల కలిగిన మృతుడు సిమెంటు కలర్ షర్టు ధరించి ఉన్నట్టు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన అతను రూయాలో చికిత్స పొందుతూ మరణించాడని తెలియజేశారు.

ఐపీఎల్ బెట్టింగులపై నిఘా

పలమనేరు: పట్టణంలోని ఆవాస ప్రాంతాల్లో నిత్యం ఐపీఎల్ బెట్టింగులు సాగుతున్నట్టు సమాచారం ఉందని, ఇలాంటి వారిపై చర్యలు తప్పవని సీఐ చంద్రశేఖర్ శుక్రవారం హెచ్చరించారు. ముఖ్యంగా యువకులు, కళాశాల విద్యార్థులు, డ్రైవర్లు బెట్టింగులకు పాల్పడుతున్నారని, దీనిపై నిఘా పెట్టామని, త్వరలో బెట్టింగ్ రాయుళ్ల భరతం పడతామన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతుని వద్ద లభించిన ఫొటో

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులోని పులిచెర్ల మార్గంలో ఇళ్ల పక్కన నిర్జన ప్రదేశంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానిక వీఆర్ఓ మౌనిక కల్లూరు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే కల్లూరు ఎస్ఐ రవి ప్రకాష్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆపై క్లూస్ టీంకు సమాచారం ఇచ్చారు. నిర్జన ప్రదేశంలో మూడునాలుగు రోజుల క్రితం మృతిచెందినట్టు తెలిపారు. మృతుని వయసు 35 ఏళ్లు ఉంటుందని, పక్కన జిప్ బ్యాగు, అందులో ఉన్న బట్టలు చెల్లా చెదురుగా పడిఉన్నాయన్నారు. మృతుని వద్ద ఉన్న బ్యాగులో ఒక పాస్‌పోర్ట్ ఫొటో ఎస్ఐకు లభించింది. ఇతని గురించి తెలిసిన వారు సీఐ సెల్: 9490617885 లేదా ఎస్ఐ సెల్ నంబర్: 9440796721కు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఈరోజు

ఎంపీ అభ్యర్థి సమీక్ష

పుంగనూరు: రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి శనివారం పుంగనూరులో పర్యటించనున్నారు. ఏప్రిల్ 2న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదనపల్లె పర్యటనకు సంబంధించి పుంగనూరు మీదుగా పలమనేరు వెళ్లనున్నారు. ఇందుకుగాను ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎంపీ పుంగనూరుకు శనివారం వచ్చి స్థానిక నేతలతో సమీక్షించనున్నట్టు పార్టీ నేతలు తెలిపారు.

ఉపవాస దీక్షలతో గుడ్ ఫ్రైడే



పలమనేరు: యేసుక్రీస్తును శిలువ వేసిన ఘట్టాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం



పలమనేరు : ప్రార్థనలు చేస్తున్న పాస్టర్, ఎమ్మెల్యే వెంకటేగౌడ, చర్చి పెద్దలు

- ప్రేమ, దయ, క్షమ గుణాలతో ముందుకెళ్తాం
- కరుణామయుని బాటలో పయనిద్దాం
- గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో ఫాదర్ జైపాల్, స్లీవారెడ్డి సందేశం
- జీసస్ ప్రబోధం..అందరికీ అనుసరణీయం: ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: యేసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, క్షమ గుణాలే మానవాళికి అనుసరణీయమని, ఈ గుణాలు కలిగి ఉంటే సమాజంలో అశాంతి, అస్థిరత ఉండదని స్థానిక సెయింట్ లూయిస్ చర్చి ఫాదర్లు జైపాల్, స్లీవారెడ్డి వాక్యసందేశమిచ్చారు. మానవాళి పాప విమోచనార్థం రక్తం చిందించిన ఆ కరుణామయుని బాటలో పయనించాలని అన్నారు. యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు పురస్కరించుని శుక్రవారం స్థానిక సెయింట్ లూయిస్ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఉపవాస దీక్షలతో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు శిలువ ఉదంతాన్ని నాటిక రూపంలో ప్రదర్శించారు. తొలుత టీఎస్ అగ్రహారం రోడ్డులోని ఫాదర్స్ బంగ్లా రోమన్ క్యాథలిక్ చర్చి నుంచి శిలువను మోసుకుంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. యేసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలు..'తండ్రీ వీరేమి చేయుచున్నారో ఎరుగరు గనుక వీరిని క్షమింపుము','నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు','అమ్మా! ఇదిగో నీ కుమారుడు..','నా దేవా నా దేవా నన్నెందుకు చేయి విడిచితివి','లేఖనము నెరవేరునట్లు నేను దప్పిగొనుచున్నాను','సమాప్తమాయెను',' తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను' అన్న మాటల గురించి చర్చిలో ఫాదర్లు ప్రత్యేక ప్రసంగాలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడారు. యేసుక్రీస్తు చెప్పిన మాటలు, ఆయన చూపిన మార్గం మానవాళికి మంచిని నేర్పిందన్నారు. మధ్యాహ్నం మజ్జిగ, పండ్ల రసాలు స్వీకరించి క్రైస్తవులు ఉపవాస దీక్షలు విరమించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్యామ్ సుందర్‌రాజు, రవి, విజయ్, భరత్, చర్చి నిర్వాహకులు, పట్టణంలోని క్రైస్తవులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: సెయింట్ పాల్ ఎఫ్ఎంబీ చర్చి, ఆర్‌సీఎం చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించారు. పురవీధుల్లో శిలువను మోస్తూ గుడ్‌ఫ్రైడే ప్రత్యేకత గురించి ర్యాలీ నిర్వహించారు. అలాగే ఏసుక్రీస్తు శిలువ ఉదంతానికి సంబంధించి లఘునాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాస్టర్లు గుణశేఖర్, వరప్రసాద్, క్రైస్తవులు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని బేతెల్ చర్చితో పాటు పలు చర్చిల్లో ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించారు. బేతెల్ చర్చ్ పాస్టర్ రాజేంద్రన్ వాక్య సందేశమిచ్చారు. జగతికి శాంతి సందేశమిస్తూ ఏసుక్రీస్తు శిలువెక్కిన రోజును గుడ్ ఫ్రైడేగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు నిర్వహించుకుంటారని, మానవాళి పాప విమోచనార్థం తన రక్తాన్ని చిందించిన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శంగా తీసుకుని ప్రేమ, దయ, క్షమ గుణాలతో జీవించాలని అన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని స్థానిక సీఎస్ఐ హట్టన్ మెమోరియల్ చర్చిలో క్రైస్తవులు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటల గురించి ప్రత్యేకంగా పాస్టర్ రాఖేష్ నిమ్రోద్‌తో పాటు మరికొందరు ప్రసంగాలు చేశారు. మధ్యాహ్నం ఉపవాస దీక్షలు విరమించారు. వీరికి సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేశారు. నిర్వహించారు. క్రైస్తవ పెద్దలు రవికుమార్, భరత్‌భూషణ్, సురేష్ క్రిస్టఫర్, భాస్కర్, జవహర్, ఆర్థర్‌పాల్, జయకుమార్, హేమంత్, సుధాకర్, సత్యరాజు, చిట్టి, కృపాకర్, ఉదయ్‌కుమార్, పార్టీ నాయకులు ఇనాయతుల్లా షరీఫ్, జయరామిరెడ్డి, నరసింహులు, కిజర్‌ఖాన్, అయాజ్, రాజేష్, సురేష్ పాల్గొన్నారు. క్రైస్తవులకు ఉపవాస దీక్షల ముగింపున అల్పాహారం పంపిణీ చేశారు.

సదుంలో..

సదుం: మానవాళి పాప విమోచనార్థం యేసుక్రీస్తు శిలువ వేయబడి, త్యాగం చేసిన పవిత్ర దినం గుడ్ ఫ్రైడే అని మరియమ్మ చర్చి ఫాదర్ డేవిడ్ తెలిపారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని శిలువను మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. క్రీస్తు ప్రభోదించిన ప్రేమ, క్షమ, దయా గుణాలతో సమాజంలో మెలగాలని వాక్య సందేశమిచ్చారు. వేణు, దొరబాబు, మల్లికార్జున, రాజన్న, బిల్లు, స్టీఫెన్, ప్రవీణ్, భానుప్రకాష్, శ్రీలత పాల్గొన్నారు.

కల్లూరులో..



బైరెడ్డిపల్లె: ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



వి.కోట: వాక్యసందేశమిస్తున్న పాస్టర్



సదుం: శిలువతో ఊరేగింపు నిర్వహిస్తున్న క్రైస్తవులు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. యేసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటల గురించి పాస్టర్ ధనరాజ్ వాక్య సందేశమిచ్చారు.. కార్యక్రమంలో సుశీల, టైటస్,సత్యవతి, రాజన్న, క్రైస్తవులు పాల్గొన్నారు.



కల్లూరు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ ధనరాజ్, క్రైస్తవులు



వి.కోట : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



పుంగనూరు : సీఎస్ఐ చర్చిలో క్రైస్తవులతో కలసి ప్రార్థనలు చేస్తున్న నాగభూషణం

ప్రభువు..నిన్ను ఆశీర్వదించుగాక!



చర్చి ఫాదర్ వద్ద ప్రార్థన చేయించుకుని ఆశీర్వాదం పొందుతున్న దుర్గ



చర్చిలో క్రైస్తవులతో పాటు కింద కూర్చుని వాక్య సందేశం వింటున్న దుర్గ

రామకుప్పం: ప్రభువు నిన్ను, నీ కుటుంబాన్ని ఆశీర్వదించునుగాక! అని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గను చర్చి ఫాదర్ ఆశీర్వదించారు. ఆమె కుటుంబం కోసం ప్రార్థించారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఆర్‌సీఎం, ఎఫ్ఎంపీబీ చర్చిల్లో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలకు హాజరైన దుర్గ క్రైస్తవులతో కలసి ప్రార్థనలు చేశారు. ఫాదర్ల వాక్యసందేశం శ్రద్ధగా ఆలకించారు. అనంతరం ఫాదర్ చిన్నప్పరాయ వద్ద ప్రార్థన చేయించుకుని ఆశీర్వాదం పొందారు. అలాగే ఉపవాస దీక్ష చేసిన క్రైస్తవులతో కలసి పండ్లరసం స్వీకరించారు. కార్యక్రమంలో దయానందం, పెనువేలు సింహ, బాలాజి, వినయ్, మునిరాజ్ పాల్గొన్నారు.

అల్లాహ్..సబ్‌కే వాస్తే దువా కర్‌నా



- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం : అల్లాహ్ సబ్‌కే వాస్తే దువా కర్‌నా.. సబ్ కే బీమారీ షిఫా కర్‌నా హై అల్లాహ్..(అల్లా దేవుడు ప్రజల క్షేమం చూడాలి..అల్లా కరుణతో మీరందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలి) అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్ ప్రార్థించారు. మండలంలోని బల్ల మసీదులో శుక్రవారం మైనారిటీల ఆత్మీయ ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. వారితో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో-కన్వీనర్ చంద్రారెడ్డి సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ పెరితాయమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యుడు బరకతుల్లా, రెస్కో డైరెక్టర్ థామస్, మైనారిటీ నేతలు షేకా, అల్లాబక్ష్, షౌకత్, తన్వీద్, తజ్ముల్, అబ్దుల్, ఏజస్ పాల్గొన్నారు.

మా వారిని గెలిపించరూ!

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ



కరపత్ర ప్రచారం చేస్తున్న దుర్గ, నాయికులు

రామకుప్పం: తన భర్త, కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్‌ను ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి దుర్గ ప్రజలను కోరారు. మండలంలోని మిట్టపల్లెలో శుక్రవారం స్థానిక నేతలు,కార్యకర్తలతో కలసి ఆమె కరపత్ర ప్రచారం చేశారు.ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తన భర్తను ఎమ్మెల్యేగా, ఎంపీగా రెడ్డెప్పను ఆశీర్వదించాలని కోరారు. నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న భరత్‌కు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, సర్పంచ్ మురళి, మండల యువజన అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు విజయ్‌కుమార్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి, సుధా, ప్రకాష్, వెంకటసుబ్బయ్య, మధు, సాంబశివం పాల్గొన్నారు

ఎంపీ, ఎమ్మెల్యేఅభ్యర్థుల గెలుపు కోసం..



కుప్పం: ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్

కుప్పం: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ చిత్తూరు ఎంపీగా రెడ్డెప్ప, ఎమ్మెల్యేగా భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఓటర్లను కోరారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 18వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని దృష్టిలో ఉంచుకుని ఆదరించాలని, అలాగే స్థానికేతరులకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అబ్బాస్, నాను, నందకుమార్, సర్దార్, కుమరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

పలమనేరు: పట్టణ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో 2024 పాలిసెట్‌కు ఉచిత శిక్షణ ఏప్రిల్1 నుంచి 24వ తేదీ వరకు ఇవ్వనున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ మహమూద్ శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 27న పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారని, దీనికిగాను దూర ప్రాంతాలకెళ్లి కోచింగ్‌కు విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రాంత విద్యార్థినీ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణతో పాటు స్టడీమెటీరియల్ కూడా ఇవ్వనున్నట్టు చెప్పారు. ఆసక్తిగల వారు కళాశాల పనివేళల్లో సంప్రదించాలన్నారు.

జగనన్న సీఎంగా ఉంటేనే సంక్షేమ ఫలాలు



పుంగనూరులో ప్రచారం చేస్తున్న నాయకులు, మహిళలు



రొంపిచెర్ల: మోటుమల్లెలలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ

పుంగనూరు: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, లేకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, కౌన్సిలర్లు నటరాజ, జెపి.యాదవ్, కాళిదాసు, మహిళలతో కలసి తాటిమాకులపాళ్యెంలో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. అలాగే చర్చివీధి, సుబేదారువీధి ప్రాంతాలలో సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్ , కౌన్సిలర్ కిజర్‌ఖాన్, మైనారిటీ నాయకురాలు సల్మా, నానబాల వీధిలో కౌన్సిలర్ నయీంతాజ్, మైనారిటీల నాయకుడు ఇంతియాజ్‌ఖాన్, అలాగే మండలంలోని సింగిరిగుంట, మార్లపల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి , బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి కరపత్ర ప్రచారం చేశారు. నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, రవి, గోపి, సాగర్, ముని, అయాజ్, చాంద్‌బాషా, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఆంజప్ప, నాయకులు నాగభూషణం , కృష్ణారెడ్డి, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

రొంపిచెర్ల: రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎన్నికలలో మరోసారి ప్రజలు గెలిపించాలని కోరుతూ మండలంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు శుక్రవారం ఇంటింటా జోరుగా ప్రచారం చేశారు. చిచ్చిలివారిపల్లెలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, మోటుమల్లెలలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, రొంపిచెర్లలో పార్టీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, జాండ్లవారిపల్లెలో సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే గానుగచింత, మోటుమల్లెల, జాండ్లవారిపల్లె, పెద్దమల్లెల, చిచ్చిలివారిపల్లె, బోడిపాటివారిపల్లె, చెంచెంరెడ్డిగారిపల్లె, బొమ్మయ్యగారిపల్లె, పెద్దగొట్టిగల్లు గ్రామ పంచాయతీల్లోనూ పలువురు నేతలు కరపత్ర ప్రచారం చేశారు. ప్రచారంలో మాజీ జెడ్పీటీసీ నీలుఫర్, వైస్ ఎంపీపీలు నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, ఎంపీటీసీలు రమణమ్మ, సిరాజున్నీసా, సర్పంచులు నాగిరెడ్డి, ప్రసాద్‌నాయుడు, నాయకులు చెంచురెడ్డి, మోహన్‌రెడ్డి, కోటా వెంకటరమణ, డాక్టర్ శ్రీనాథ్, యుగంధర్ రెడ్డి, సురేంద్రనాయుడు, బాబు, అలీంఖాన్, సూర్యనారాయణ రెడ్డి, శ్రీనాధనాయుడు, వెంకటనాగులు, సైపుల్లాఖాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



మార్లపల్లెలో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రెడ్డి



నానబాలవీధిలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నయీంతాజ్, ఇంతియాజ్‌ఖాన్



ఇంటింటా ప్రచారం చేస్తున్న ఫకృద్దీన్‌షరీఫ్, కౌన్సిలర్ కిజర్‌ఖాన్



రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ



రొంపిచెర్ల: గానుగచింతలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు